08ATP27_08ATP27.qxd 21-12-2025 PM 10:35 Page 1



# జగన్ పాలన స్వర్ణయుగం రొళ్ల జడ్పీటిసి అనంతరాజు

రొళ్ల డిసెంబర్ 21 ప్రభాతవార్త:


కేక్ కట్ చేస్తున్న జడ్పీటిసి అనంతరాజు

జగన్ పాలన స్వర్ణయ్నుగ అని రొళ్ల జడ్పీటిసి అనంతరాజు అన్నారు. ఆదివారం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని దొడ్డేరి గ్రామపంచాయతీలో ఘనంగా జరుపుకున్నారు. మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ముందు భారీ కేక్ ను కట్ చేసి జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులకు కేక్ పంచిపెట్టారు. తోలుతూ జెడ్పిటిసి అనంతరాజు మాట్లాడుతూ..వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సంక్షేమాన్ని, అభివృద్ధిని సమానంగా చూశారన్నారు.అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలు పెట్టి విద్యారంగాన్ని బలోపేతం చేశారనీ.జగనన్న ఇళ్ల పట్టాలు ఇచ్చి,ఇళ్లను నిర్మించి పేదల సొంతంటి కలను నెరవేర్చారన్నారు.ఫ్యామిలీ డాక్టర్ ద్వారా గ్రామాల్లోనే వైద్య సేవలు అందించి ఆరోగ్యశ్రీ సేవలను విస్తరించారరన్నారు. నాడునేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రులు బాగు చేశారన్నారు. అన్నదాతలకు ప్రతి ఏటా రైతు భరోసాను సకాలంలో అందించారనీ గ్రామాల్లో సచివాలయాలు, వెల్నెస్, రైతు భరోసా కేంద్రాలను నిర్మించి రూపురేఖలనే మార్చివేశారన్నారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, వైఎ స్సార్ కాపునేస్తం..ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నారనీ గుర్తు చేశారు.కార్యక్రమంలో నాయకులు నాగేంద్ర, యర్రగుంటప్ప,రవి, ఈరన్న, తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# హిందూ సమాజాన్ని శక్తివంతంగా మార్చేందుకు ప్రతిఒక్కరూ కదలిరావాలి

## హిందువుల్లో జాగరణ కోసమే హిందూ సమ్మేళనం

ధర్మవరంటౌన్ డిసెంబరు 21 ప్రభాతవార్త

దేశంలో హిందూ సమాజాన్ని శక్తివంతంగా మార్చేందుకు ప్రతిఒక్కరూ కదలిరావాలి. హిందువుల్లో జాగరణ కోసమే హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామని అఖిల భారత సహ సంఘటక్ దేవేంద్ర, కోన కన్వాశ్రమం దత్తానందగిరిస్వామిలు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం సాయంత్రం ఆర్ఎస్ఎస్, హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో హిందూ ధర్మానికి సమానం ఏదిలేదన్నారు. రాబోయే రోజుల్లో దేశాన్ని ముక్కలు, చెక్కలు చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. కమ్యూనిస్టులు ఒకవైపు అయితే ముస్లింలు ఇస్లామిక్ దేశంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. క్రైస్తవులు మత మార్పిడితో క్రైస్తవ దేశంగా మార్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. విదేశీ కంపెనీలు వచ్చి స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయకుండా విదేశీ వస్తువులకు బానిసలను చేస్తున్నారని చెప్పారు. హిందూ ధర్మాన్ని నాశనం చేసేందుకు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారన్నారు. హిందూ సమాజం శక్తివంతం అయ్యేందుకు ప్రతిఒక్కరూ ఐకమత్యంతో హిందువులంతా కదలిరావాలన్నారు. హిందూ సమాజానికి అవమానం జరిగితే 10 శాతం హిందువులు నిలదీసేందుకు ముందుకు రావాలని అప్పుడే హిందూ సంస్కృతి సాధ్యమవుతుందన్నారు. హిందువులంతా బంధువులై మెలుగుదామని సూచించారు. మరుగున పడకుండా ధర్మాన్ని ఆచరించాలని తెలిపారు మాంసం తినే హిందువులు ఎందుకు హలాల్ చేసే మాంసాన్ని తింటున్నారని ప్రశ్నించారు. హలాల్ అనుసరించడం మన ధర్మం కాదని ప్రతిఒక్క హిందువు ఇది పాటించాలన్నారు. హిందువుకు సమస్య ఎదురైతే అందరూ సంఘటితమై పోరాడాలని సూచించారు. ప్రతి పౌరుడు ఒక అడుగు ముందుకు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గాజుల సోమేశ్వరరెడ్డి తదితరుల సమక్షంలో విద్యార్థులు యోగాసనాలు చేసి అందరిని ఆకట్టుకున్నారు. నాట్యాచార్యుడు బాబుబాలాజీ శిష్య బృందం నాట్యం చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సంఘ్ అధ్యక్షులు గుద్దిటి రామచంద్ర, అయ్యప్పస్వామి సేవా సమితి గురుస్వామి పీజే విజయ్కుమార్, చిన్నపిల్లల వైద్యులు మదన్మోహన్, విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యవాహ పులిచెర్ల వేణుగోపాల్, ఇస్కాన్ సంస్థ ప్రతినిధి మాధవదాస్ ప్రభు, బీసీ మహిళా అధ్యక్షురాలు జయశ్రీ. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, న్యాయవాదులు అంజన్ రెడ్డి, బిల్లే రవీంద్ర, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న వైసీపీ నాయకులు


కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు. ఘనంగా మాజీ సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు.

కనగానపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో వైసీపీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఆదివారం మండల వైసీపీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే భాను కోట గ్రామంలో వైసీపీ అభిమానులు పొట్టేళ్లు బలి ఇచ్చి వైయస్ జగన్ ఫ్లెక్సీకి రక్తాభిషేకం చేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఐదేళ్ల కాలంలో అన్ని కుల, మత బేదం లేకుండా అందరికీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఆంధ్ర ప్రజల హృదయాల్లో గూడు కట్టుకున్నారని ఆయన సేవలు 2029లో మరోసారి సీఎం గా చేసుకుంటే ప్రజలకు ఎలాంటి కష్టాలు లేకుండా ఆదుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారుతి ప్రసాద్, వైసిపి మాజీ మండల కన్వీనర్ మామిళ్ళపల్లి అమర్నాథ్ రెడ్డి, వైసీపీ మండల నాయకులు వలగొండ భాస్కర్, ఎంపీపీ భాగ్యమ్మ, ఎంపీటీసీలు కృష్ణారెడ్డి, పూజారి చిన్న చెరువన్న వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

గుడిబండ డిసెంబర్ 21 ప్రభాతవార్త


కేక్ కట్ చేస్తున్న జిబి శివకుమార్

మండలంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ పాల్గొని కేక్ కట్ చేసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తదనంతరం ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో ప్రజలు సంక్షేమం గురించి ఆలోచించిన వ్యక్తి జగన్మోహన్రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన


ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు

గుంతకల్లు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

పట్టణంలోని సిఐటియు కాలనీలో పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయవర్ధన్రెడ్డి, చిన్నపిల్లల వైద్యనిపుణులు కీర్తికిరణ్రెడ్డి, ఆర్థోపెడిక్ వైద్యులు ఏకే జిలాని, సివిల్ సర్జన్ శ్రీనివాస్యాదవ్, మహిళా వైద్య నిపుణులు డాక్టర్ సుజాత, డాక్టర్ అలేఖ్య, కార్డియార్టిక్ ఫిజీషియన్ డాక్టర్ విక్రమ్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మల్లికార్జునలు పాల్గొని దాదాపు 300 మంది రోగులకు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. స్మార్ట్ ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచితంగా రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమాదేవి వైద్యులకు జ్ఞాపికలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సొసైటీ నిర్వాహకులు సురేంద్రబాబు, బి.శ్రీనివాసులు, మారుతిప్రసాద్, సాకే నాగరాజు, స్మార్ట్ ల్యాబ్ నిర్వాహకులు విజయరావు, నాయకులు రంగమ్మ, జ్యోతి, షబ్బీర్బాషా, సూరి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# గుత్తి ఆర్ఎస్లో చోరీ

గుత్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త


గుత్తిలో చోరీ జరిగిన దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్లో హోరేబ్ చర్చి ప్రాంతంలో నివాసముండే రిటైర్డ్ రైల్వే ఉద్యోగి సుధాకర్ ఇంటిలో ఆదివారం తెల్లవారుజామున చోరీ జరిగింది. రెండు రోజుల క్రితం వ్యక్తిగత పని నిమిత్తం ఆయన హైదరాబాద్కు వెళ్లారు. ఈ నేపథ్యంలో గుర్తుతెలియని అగంతకులు లోనికి చొరబడి బీరువాలో ఉన్న 80 గ్రాముల బంగారు ఆభరణాలు, 15 వేల రూపాయల నగదును చోరీ చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గుత్తిలో ఘనంగా మాజీ సిఎం జగన్ జన్మదిన వేడుకలు

గుత్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో ఆదివారం వైకాపా ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన సిఎం కావాలంటూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విశాలాక్షి, పార్టీ పట్టణ కన్వీనర్ మధుసూదన్రెడ్డి, మాజీ కన్వీనర్లు హుస్సేన్పీరా, గోవర్ధన్రెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రవీణ్కుమార్యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లయ్యయాదవ్, రాష్ట్ర కార్యదర్శి రంగారెడ్డి, నాయకులు గురుప్రసాద్ యాదవ్, మహమ్మద్షఫీ, మహబూబ్బాషా, రంగస్వామి, రమేష్రెడ్డి, మున్వర్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

# గుత్తిలో పల్స్పోలియో

గుత్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త


పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాలలో ఆదివారం చిన్నారుల పాలిట ప్రాణాంతకంగా పరిణమించే పోలియో వ్యాధిని నివారించేందుకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో మున్సిపల్ కమీషనర్ జబ్బార్మియా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 6200 మంది చిన్నారులు ఉన్నట్లు గుర్తించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిడిఒ ప్రభాకర్నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. దాదాపు 90 శాతం మేర పోలియో చుక్కలు వేశారు. మిగిలినవారికి సోమ, మంగళవారం ఇంటింటా చుక్కలు వేసే కార్యక్రమం చేపడతామని అధికార వర్గాలు తెలిపాయి.

# లేపాక్షిలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

లేపాక్షి, డిసెంబర్ 21 ప్రభాతవార్త


వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న వైసిపి నేతలు

మండల కేంద్రమైన లేపాక్షిలో ఆది వారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల వైకాపా కన్వీనర్ నిస్సార్ అహ్మద్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కన్వీనర్ నిస్సార్ అహ్మద్, మండల ఉపాధ్యక్షులు ఆంజనరెడ్డి, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్రెడ్డి, రమేష్రెడ్డి తదితరులు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు బడుగు బలహీనవర్గాలతో పాటు అన్ని వర్గాల వారికి అమలు చేసిన సంక్షేమ పథకాలు రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలపై దాడులు అధికమయ్యాయన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరింత ఉత్సాహంతో గ్రామాల్లో వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

బెలుగుప్ప, డిసెంబర్ 21 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో కురుబ పెద్దలు, కురుబ సోదరీ సోదరులు కురుబ బాంధవులు శ్రీ భక్తకనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్త కనకదాసు కురుబలకు ఆరాధ్య దైవమన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించారు. సాయంత్రం ట్రాక్టర్లో ఆశీనులను గావించి పుర వీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కురుబలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురబలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్స్ పోలియో విజయవంతం

బెలుగుప్ప, డిసెంబర్ 21 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం డా.ప్రియాంక ఆధ్వర్యంలో పల్స్పోలియో చుక్కలను 0-5 సంవత్సరాల చిన్నారులకు రెండు చుక్కలను వేశారు. మండల వ్యాప్తంగా 38 కేంద్రాలను పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. 4867 మంది చిన్నారులకుగాను 4698 మందికి ఆదివారం వేసినట్లు పల్స్పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. దీంతో 97 శాతం నమోదు అయినట్లు డాక్టర్ తెలిపారు. మిగిలిన 3 శాతం చిన్నారులకు ఇంటింటికీ వెళ్లి వేసి 100 శాతం పూర్తి చేస్తామని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటరమణ, ఎంపిహెచ్ఈఓ విజయ్కుమార్, సిహెచ్ఓ పద్మావతి, నర్సులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పోస్ట్ ఖాళీలకు దరఖాస్తులు చేసుకోండి

అగళి, డిసెంబర్21 ప్రభాతవార్త

అగళి మండలంలో 4 అంగన్వాడి హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హులైన వారు ఈనెల 30వ తేదీ 5 గంటల లోపల దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి తెలిపారు. ఇనగలూరు అంగన్వాడి హెల్పర్ బిసి డికు కేటాయించారు. వడగుంటనపల్లి అంగన్వాడీ హెల్పర్ పోస్ట్ ను ఓసి కేటగిరికి కేటాయించారు రామనపల్లి అంగన్వాడి ఎల్పర్ పోస్టును ఓసీ కేటగిరికి కల్పించారు హెద్ది హళ్లి అంగన్వాడి హెల్పర్ పోస్టను బిసి డి కేటగిరికి కేటాయించారు అర్హులైన వారు ఈనెల 22 నుండి 30వ తేదీ 5 గంటల లోపు ఐసిడిఎస్ కార్యాలయం మడకశిర కు దరఖాస్తును సమర్పించాలన్నారు దరఖాస్తు చేసినట్లు రసీదును పొందాలన్నారు అంగన్వాడి మినీ అంగన్వాడి హెల్పర్ పోస్టులకు పదవ తరగతి తప్పక ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు వివాహితులై స్థానికులై ఉండాలన్నారు 1-7-2025 నాటికి 21 నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలన్నారు దరఖాస్తుకు పదవ తరగతి ఉత్తీర్ణత మార్స్ మెమో నేటివిటీ క్యాస్ట్ అంగవైకల్యం ఉంటే అంగవైకల్యం సర్టిఫికెట్ స్థానికతకు క్యాష్ సర్టిఫికెట్ కు గెజిటెడ్ అధికారి సంతకం కూడా ఉండాలన్నారు ఇటీవల కొత్తగా చేయించిన పాస్ ఫోటో సైజ్ ఫోటోలకు గెజిటెడ్ అధికారి సంతకం ఉండాలని అన్ని సర్టిఫికెట్లు జతచేసి ఐసిడిఎస్ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

# ఉత్తమ అవార్డు గ్రహీత ఎస్సై నాగమధుని సన్మానించిన తెలుగుదేశం నాయకులు

కనేకల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త


ఎస్సైని సన్మానిస్తున్న తెలుగుదేశం నాయకులు

సైబర్ క్రైమ్ చేదింపులో ప్రతిభకు గుర్తింపు ఏ బి సి డి అవార్డు గ్రహీత ఎస్సై నాగమధుకు తెలుగుదేశం నాయకులు ఆదివారం పోలీస్ స్టేషన్లో సన్మానించారు. సైబర్ క్రైమ్ కేసుల ఛేదింపులో అసాధారణ ప్రతిభను కనబరిచిన కనేకల్ పోలీస్ స్టేషన్ ఎస్సై నాగమధుకు లభించిన ఏ బి సి డి అవార్డు సందర్భంగా కనేకల్ పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగమధును శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవలి కాలంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన పలు సైబర్ నేరాలను సమర్థవంతంగా దర్యాప్తు చేసి, అంతర్రాష్ట్ర ముఠాలను గుర్తించి అరెస్టు చేయడంలో ఎస్సై నాగమధు కీలక పాత్ర పోషించారని నాయకులు ప్రశంసించారు. ఆయన అంకితభావంతో చేసిన సేవలకు గుర్తింపుగా లభించిన ఏబిసిడి అవార్డు పోలీసు శాఖకే గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసు అధికారులకు ఇలాంటి అవార్డులు మరింత ఉత్సాహం, ప్రోత్సాహం కలిగిస్తాయని అన్నారు.భవిష్యత్తులో కూడా సైబర్ నేరాలపై కఠినంగా వ్యవహరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఎర్రగుంట వన్నారెడ్డి మాజీ కన్వీనర్ సుదర్శన్ గోపులాపురం బసవరాజు మార్కెట్యార్డు డైరెక్టర్ చాంద్ బాషా మాజి కన్వీనర్ లాలెప్ప చెరువు సంగం అద్యాశులు బిటి రమేష్ కవిట్ మాభు ఆది నాగరాజు సలీం మారెంపల్లి వాండ్రప్ప వెంకటేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయల గిరిజన రిజర్వేషన్లను అమలు చేయాలి

రొళ్ల డిసెంబర్21 ప్రభాత వార్త:


రిజర్వేషన్లు అమలు చేయాలంటున్న వాల్మీకిలు

మండలంలోని రత్నగిరి గ్రామ వాల్మీకి యువత ఆధ్వర్యంలో వాల్మీకి బోయల గిరిజన రిజర్వేషన్లను ప్రభుత్వాలు అమలు చేయాలని వారు ఆదివారం డిమాండ్ చేశారు. ఇదే అంశంపై 2017లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాల్మీకి బోయలను గిరిజన తెగల జాబితాలో చేర్చాలని అస్సెంబ్లీలో తీర్మానం చేశారన్నారు.కేంద్ర ప్రభుత్వానికి పంపిన తీర్మానంను వ్నెటనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆమలు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న రంగప్ప, రవికుమార్, నాగప్ప, పృథ్వీరాజ్, రమేష్, అశోక్, రంగనాథ్,మంజునాథ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ మారుస్తున్నాం.. ఎస్.ఐ

డి.హిరేహాళ్ డిసెంబర్ 21 ప్రభాతవార్త


మాట్లాడుతున్న ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను మండల్ రెవెన్యూ కార్యాలయం లోకి మారుస్తున్నట్లు ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన డి. హిరేహాళ్ ప్రస్తుత పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ను మారుస్తున్నామన్న సమాచారం మండల ప్రజలకు తెలియపరుస్తున్నానని ఎస్ఐ చెప్పారు. 150 ఏ జాతీయ రహదారి బళ్లారి నుండి బెంగళూరుకు నిర్మాణంలో ఉన్నందున ఆ రహదారి పోలీస్ స్టేషన్ మీదుగా వెళుతున్నందున పై అధికారుల ఆదేశాల మేరకు సోమవారం నుండి పాత రెవెన్యూ కార్యాలయంలోకి మారుస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల ప్రజలు ఈ విషయాన్ని గమనించి అక్కడికి చేరుకొని తమ సమస్యలు విన్నవించుకోవాలని మీ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళల కృషి చేస్తామని ఆయన మండల ప్రజలకు సందేశం పంపారు.

# మీ పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయించండి

## తల్లిదండ్రులకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి

రాయదుర్గం రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త


చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

దేశవ్యాప్తంగా పోలియో కేసులు లేనప్పటికీ బంగ్లాదేశ్ లాంటి సరిహద్దు దేశాల నుండి వచ్చే వారి వల్ల ప్రమాదం ఉండవచ్చన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయిస్తుందని ఎమ్మెల్యే కాలవ తెలియజేశారు. రాయదుర్గం పట్టణంలో ఆదివారం ఆయన పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలియో నిర్మూలన కోసం భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు పోలియో చుక్కల ఆదివారంగా నిర్వహిస్తోందన్నారు. ఐదు సంవత్సరాల లోపు వయసున్న పిల్లలు రాయదుర్గం నియోజకవర్గంలోనే 24 వేల మందికి పైగా ఉన్నారన్నారు. వాళ్ళందరికీ పోలియో చుక్కలు వెయ్యాలనే లక్ష్యంగా పెట్టుకొని సిబ్బంది ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసారన్నారు. ఈ సెంటర్ కు తీసుకొచ్చిన పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తారని, రాలేకపోయిన వాళ్ళ ఇల్ల దగ్గరికి సోమవారం సిబ్బందివెళ్ళి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఎవరైతేరాలేదో వాళ్ళందరూకూడాతప్పక సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, ప్రధానకార్యదర్శి కిరణ్,దబ్బిడిశివ, పోరాళ్ల పురుషోత్తం, పసుపులేటి నాగరాజు, మెకానిక్ మల్లి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శ

కనగానపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త


చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

పలు కారణాలతో మరణించిన టీడీపీ నాయకుల కుటుంబాలకు అండగా ఉంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా ఇచ్చారు. కనగానపల్లి గ్రామంలో వివిధ కారణాలతో మరణించిన టీడీపీ నేతల కుటుంబ సభ్యుల ఇళ్లకు ఆదివారం ఆమె వెళ్లారు. గత వారంలో గుండెపోటుతో మరణించిన వజ్జల శివప్రసాద్తోపాటు అనారోగ్యంతో మరణించిన సీనియర్ నాయకుడు ఆవుల ముత్యాలప్ప, విద్యుత్ షాక్ తో మరణించిన యువకుడు బిల్లే వరుణ కుమార్ ఇళ్లకువెళ్లి వారిచిత్రపటాలకు పూలమాలలువేసి ఆమె నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబాలకు భరోసా ఇచ్చారు. అంతకముందు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్యులు, స్థానిక నాయకులతో కలసి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలో ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకునేలా చూడాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి -జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

పుట్టపర్తి(కల్చరల్), డిసెంబర్ 20, ప్రభాతవార్త


మెగా జాబ్ మేళా పోస్టర్లను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, అధికారులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. ఆదివారం సంస్కృతి కళాశాలలో ప్రచార పోస్టర్లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 23న మంగళవారం మండల కేంద్రమైన కొత్తచెరువులో ఉదయం 9.00 గంటలకు శ్రీ శివ సాయి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో 20కి పైగా బహుళజాతి కంపెనీలు పాల్గొని జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో టెక్ మహీంద్రా, ట్వెంటీ ఫోర్ సెవెన్ - 24/7 (24/7), హెచ్డీఎఫ్సీ బ్యాంకు, హెచ్1 హెచ్ఆర్ సొల్యూషన్స్, మొబైల్ తయారీ సంస్థ, ఎన్ఎక్స్ఏ ఎఫ్పీ కంపెనీ లిమిటెడ్, ఏసీటీ ప్రైవేట్ లిమిటెడ్, కేఐఎంఎల్, ఎల్ఎంఎస్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, హ్యుందాయ్ మొబిస్, జస్ట్ డయల్, పేటీఎం, లేబర్నెట్, యంగ్ ఇండియా తదితర ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.ఈ మెగా జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, బీ.ఫార్మసీ / ఎం.ఫార్మసీ, నర్సింగ్, ఏదైనా డిగ్రీ, ఏదైనా బీటెక్, పీజీ అర్హత కలిగిన 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10,000 నుండి రూ.25,000 వరకు వేతనం లభించే అవకాశముందని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, రెండు ఫోటోలు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9966682246, 7981541994 నంబర్లను సంప్రదించవచ్చని, అలాగే అభ్యర్థులు తప్పనిసరిగా https://naipunyam.ap.gov.in/user-registration వెబ్సైట్లో ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

# ఘనంగా మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మ దిన వేడుకలు

పరిగి డిసెంబర్ 21 (ప్రభాత వార్త ):


కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు

పదేళ్ల సంక్షేమ పాలనలో కనీ విని ఎరుగని రీతి లో ప్రజలకు అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలును అందించి ప్రతి ఇంట సిరులు పూయించిన మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరి గుండెల్లో చిర స్థాయిగా నిలిచి పోతారని వక్తలు కొనియాడారు, ఆదివారం మండలం లోని వైస్సార్సీపీ అధినేత వైస్ జగన్ మోహనరెడ్డి పుట్టిన రోజు సందర్బంగా ఆపార్టీ శ్రేణులు వే డుకలను ఘనంగా నిర్వహించారు మండల కేంద్రం లో ని వైస్సార్ సర్కిల్ లో దివంగత ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో తొలుత వైస్సార్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసారూ అనంతరం బర్త్ డే కేక్ ను కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు జగనన్న నాయకత్వం వర్ధిల్లాలని నినదించారు, వక్తలు మాట్లాడుతూ గత వైస్సార్ ప్రభుత్వం హయాం లో అనేక సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రన్ని అన్ని విధాల అభివృద్ధి పథం లో నిలపడం జగనన్న కె దక్కిందని తెలియ పరిచారు ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ మండల కన్వీనర్ నరసింహామూర్తి ఎంపీపీ సవిత ప్రభాకర్, సర్పంచులు ఎంపీటీసీ లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అదేవిదంగా ఊటకూరు పుట్టగూర్లపల్లి లో జరిగిన కార్యక్రమంలో అన్నదానం చేశారు మోద,శ్రీరంగ రాజుల పల్లి తదితర గ్రామాల్లో వేడుకలు జరుపు కొన్నారు.

06ATP27_06ATP27.qxd 21-12-2025 PM 10:33 Page 1



## అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాపోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

బత్తలపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



బత్తలపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సరస్వతి

బత్తలపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల పరిధిలోని అంగనవాడి కార్యకర్త, సహాయకురాలు పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ సరస్వతి పేర్కొన్నారు. బత్తలపల్లి మండలంలోని యర్రాయపల్లిలోని సెంటర్ కు అంగనవాడి కార్యకర్త పోస్ట్ కు ఓసి కేటగిరీకి చెందిన అర్హులైనవారు, తాడిమర్రి మండలంలోని దాడితోట 4 సెంటర్కు సహాయకురాలు పోస్టుకు ఎస్సీ కేటగిరీకి చెందిన అర్హులైన వారు, ముదిగుబ్బ మండలంలోని ముదిగుబ్బ1 సెంటర్ కు సహాయకురాలు పోస్టుకు పీహెచ్ కేటగిరి చెందిన అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే మహిళలు స్థానికులై ఉండి, పదవ తరగతి పాస్ అయిన వారు 21 సంవత్సరం నుండి 35 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులకు ఈనెల22 నుండి 30వ తేదీ ఐదు గంటల వరకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు. చివరి తేదీ దాటిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తులు స్వీకరించబడవని ఆమె తెలిపారు. ఖాళీల భర్తీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా చేపడతామని మార్గ దర్శకాలలో పేర్కొన్న అర్హతలు, నియమ నిబం ధనలు తప్పనిసరిగా అభ్యర్థులు కలిగి ఉండాలని, ఖాళీలకు సంబంధించిన పూర్తి వివరాలకు బత్తలపల్లి ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

అమరాపురం డిసెంబర్ 21 ప్రభాతవార్త



వైయస్సార్ కు నివాళులర్పిస్తున్న నాయకులు దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం, వీరాపురం, పేలుబండ, హీమావతి, వలస, హాలుకూరు, బసవన పల్లి గ్రామాలలో మాజీ ముఖ్య మంత్రి వైకాపా అధినేత జగ న్మోహన్ రెడ్డి జన్మదిన వేడు కలను వైఎస్ఆర్సిపి నాయకు లు ఘనంగా జరుపుకున్నారు. అమరాపురం పట్టణంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ ముఖ్య మంత్రి జగన్ జన్మదిన వేడుక లను వైకాపా మండల కన్వీనర్ లోక్నాథ్, వైకాపా సీనియర్ నాయకులు అమరాపురం ఎంపీటీసీ నాగభూషణ్, ఎంపిటిసి హనుమంతరాయ, జిల్లా వైకాపాఎస్సీ సెల్ కార్యదర్శి ఏ నారాయణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న, సీనియర్ నాయకులు పేలుబండ ప్రసాద్, ఆటో తిప్పయ్య, జెకె మూర్తి, సురేష్, మూర్తి, యువ నాయకుడు మల్లికార్జున, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ స్థాపన మన అందరి బాధ్యత

వజ్రకరూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త




పోలియో చుక్కలు వేస్తున్న జనసేన మండలాధ్యక్షుడు అచ్చనాల చెన్నకేశవ్

పోలియో రహిత సమాజాన్ని స్థాపించడం మనందరి బాధ్యత అని జనసేన మండలాధ్యక్షుడు అచ్చనాల చెన్నకేశవ్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాల న్నారు. పోలియో చుక్కలు వేయడానికి ప్రత్యేక శిబిరాలు నెలకొల్పారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించేలా వైద్య సిబ్బంది చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు సర్దార్ వల్ల ఎంపీ హెచ్ ఈఓ గురు ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు..



వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

మడకశిర టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాజీ ముఖ్య మంత్రి వైకాపా అధినేత జగన్మోహ న్ రెడ్డి జన్మదిన వేడుకల్ని సమన్వ యకర్త ఈర లక్క ప్ప ఆధ్వర్యంలో అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకల్ని నిర్వహిం చారు. ఆదివారం పట్టణంలోని వాల్మీకి సర్కిల్లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకల్ని ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ: గ్రామీణ స్థాయిలో పరిపాలన తీసుకెళ్లడమే కాకుండా గడపగడపకు సంక్షేమాన్ని చేర్చిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. విద్య, వైద్యంలో విప్లవాత్మక మార్పులతో పేదలకు విద్య వైద్యాన్ని అందించాడు అని పేర్కొన్నారు. ప్రచార ఆర్భాటాలు లేకుండా ప్రజలకు సంక్షేమాన్ని అభివృద్ధిని అందించిన నేత జగన్మోహన్ రెడ్డి అలాంటి నేతకు అభిమానులు ప్రతి గ్రామపంచాయతీ లోను ముందుకు వచ్చి జన్మదిన వేడుకల్ని జరుపుకుంటూ ఉండడం ప్రత్యేకత అన్నారు ముఖ్యంగా జక్కేపల్లి, వై బి.హళ్ళి , హరే సముద్రం, తదితర గ్రామపంచాయతీలో పెద్ద ఎత్తున ఆ పార్టీ శ్రేణులు వైకాపా అధినేత జన్మదిన వేడుకల్ని అంగారంగంగా నిర్వహించారు. పట్టణంలో నిర్వహించిన జన్మ దిన వేడుకల్లో వైకాపా అబ్జర్వర్ రఘునాథరెడ్డి, ఇంచార్జ ఈర లక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి,, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, జిల్లాఎస్సీ సెల్ అధ్య క్షుడు నరసింహమూర్తి, గుడిబండ జడ్పిటిసి భూతరాజు, బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు అశ్వత్ నారాయణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తనయుడు జయ రాజ, రాష్ట్ర మున్సిపల్ జాయింట్ సెక్రెటరీ అన్సర్ ఖాన్, పట్టణ ఉపాధ్యక్షుడు మధు, యువ నేత ఫణి, తదితరులు పాల్గొన్నారు.

## 5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలను వేయించాలి

### పోలియో రహిత జిల్లా కొరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్

శ్రీ సత్యసాయి జిల్లా (వైద్యము) డిసెంబరు 21 ప్రభాతవార్త:



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

జిల్లాలో 0 5 ఏళ్లలోపు పిల్లలంద రికీ తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించి, పోలియో రహిత శ్రీ సత్య సాయి జిల్లా కొరకు ప్రతి ఒక్కరు భాగ స్వాములు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్ కోరారు. స్థానిక ఎనుములపల్లి పిహెచ్సి కేంద్రంలో ఆదివారం ఉదయం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు సుమారు 2,11,391 మంది పిల్లల కోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికోసం జిల్లా వ్యాప్తంగా 2037పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తొలిరోజు పోలింగ్ కేంద్రాల్లో చుక్కలను వేయడంతోపాటు, 22 నుంచి 23 వరకు మున్సిపాలిటీ, గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని చెప్పారు. దీనికోసం 8140 మంది ఆరోగ్య కార్యకర్తలను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలు, మురికివాడలు, హైరిస్క్ ప్రాంతాలు, సంచార జాతుల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం పై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. పోలియో చుక్కలు వేసుకోవడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని స్పష్టం చేశారు. అందువల్ల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని కోరారు. దేశంలో ఇప్పటికే పోలియోను దాదాపు నిర్మూలించడం జరిగిందని, అయినప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా పోలియో చుక్కలను వేయడం జరుగుతోందని జేసి తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసి తో పాటు ఆర్డీవో సువర్ణ, తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, పిహెచ్సి వైద్యులు కూడా పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఐదు సంవత్సరాల లోపు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

ధర్మవరంటౌన్, డిసెంబరు 21 ప్రభాతవార్త



మాట్లాడుతున్న నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు


ఏ క్రీడలోనైనా గెలుపోటములను సమానంగా తీసుకోవాలని నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు సూచించారు. పట్టణంలోని ఆర్డీటీ క్రీడామైదానంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ పోటీలను నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు ప్రారంబించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ... క్రీడలలో గెలుపోటములను స్పోర్టీవ్ తీసుకోవాలన్నారు. క్రీడలలో పాల్గొనే ఉపాధ్యాయులకు శుబాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తరపున మీకు అన్నివిదాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆనంతరం ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయు లు నిత్యం విద్యాబోధనలో ఉంటున్నారని వారికి కాస్తా ఆటలు కూడా ఉండాలని ఈ క్రీడాపోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయు లకు మానసిక ప్రశాంతత చాలా అవసరమన్నారు. జిల్లాలోని పెనుకొండ, కదిరి, పుట్టపర్తి, ధర్మవరం డివిజన్ నుంచి నాలుగు జట్లు పాల్గొన్నాయన్నా రు. ఇందులో ధర్మవరం, కదిరి జట్టు ఫైనలు చేరుకున్నాయని ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఎఫ్ లక్ష్మీనారాయణ, ధర్మవరం మండల కో ఆర్డీనేటర్ స్వరూప, రమేశ్, నాగరాజు పాల్గొన్నారు.

## తాజా చేపలు " ధర్మవరం " కేంద్రంలో లభ్యం..

ధర్మవరం రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త



రకరకాల చేపలను నీటి తొట్టెలో ఉన్న దృశ్యం




బ్రతికిన చేపలు విక్రయానికి చూపుతున్న విక్రయ దారుడు

ధర్మవరం పట్టణానికి చెందిన దామోదర్( దాము) కుటుంబ సభ్యులు మార్కెట్ యార్డ్ వద్ద చేపలు విక్రయిస్తూ జీవనం సాగిస్తుండేవారు. వారి బాటలోనే పయనిస్తూ తను చాపల విక్రయిస్తూ జీవనాధారం కొనసాగిస్తున్నారు... చేపల నిలువు కోసం రూ. 8లక్షలతో షెడ్డు ఏర్పాటు.. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నాణ్యమైన బ్రతికున్న చేపలను విక్రయించాలనే సంకల్పంతో పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపాన పెట్రోల్ బంక్ వద్ద రూ. 8 లక్షలు పెట్టుబడితో షెడ్డు నిర్మాణం చేశారు. షెడ్డు భాగంలో రెండు నీటి నిలువ తొట్టెలను నిర్మించారు. పార్నపల్లి డ్యాం, ఇతర ప్రాంతాల నుంచి లైవ్ ఫిష్ లను కొనుగోలు చేసి వాటిని షెడ్డులో ఉన్న నీటి తొట్టిలో చేపలను వదులుతున్నారు. ఆ చేపలు చనిపోకుండా వాటికి మోటార్ సహాయముతో ప్రాణవాయువు ఆక్సిజన్ ను అందిస్తున్నారు. దీంతో చేపలు చనిపోకుండా గలగల నీటిలో జల చరాలు తిరుగుతున్నాయి. కొనుగోలుదారులు వాటిని ఎంతో ఆసక్తిగా తిలకిస్తున్నారు... ఏఏచేపలు అందుబాటులో ఉన్నాయం టే... సముద్ర చేపలు వంజరమ్, టూ నా, బ్లాక్ ఫామ్ నెట్, రాజోలు, బంగడాఫిష్, టైగర్ రొయ్యలు రూప్ చంద్ తో పాటు కట్ల రోప్ చేపలు, ఎర్ర బొచ్చులు, గడ్డి చేపలు, కొరమీన్, టూన్ ఆఫీస్, వైట్ ప్లాలెట్, పీతలు జిలేబి అపోలో ఫిష్ వంటివి అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు...

**ప్రజా ఆరోగ్యమే నా లక్ష్యం: దామోదర్, చేపల వ్యాపారి,:** ధర్మవరంలో ఐస్‌లో ఉంచిన చేపలు విక్రయించకుండా బ్రతికున్న చేపలను విక్రయించాల నే లక్ష్యంతో ఈమార్గాన్ని ఎంచుకున్నాను. స్వచ్ఛమైన చేపలను వినియోగదా రులు ముందే వాటిని తూకంవేసి విక్రయిస్తున్నాను. దీంతోపాటు వైజాగ్ నుంచి సముద్ర చేపలను తెప్పించి విక్రయిస్తున్నాను. ప్రజా ఆరోగ్యం కోసం నావంతుగా నేనుకృషి చేస్తున్నాను. నావద్ద 15 రకాల చేపలు ఉన్నాయి. ఏదైనా శుభకార్యక్రమాలకుకూడా బ్రతికినచేపలను విక్రయిస్తానన్నారు. కావలసిన వారు ఈనెంబర్‌కు 9182158428 ఫోన్ చేస్తే పంపుతాను.

## అంగన్వాడి పోస్ట్ ఖాళీలకు దరఖాస్తులు చేసుకోండి

అగళి డిసెంబర్21 ప్రభాతవార్త

అగళి మండలంలో 4 అంగన్వాడి హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హులైన వారు ఈనెల 30వ తేదీ 5 గంటల లోపల దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి తెలిపారు ఇనగలూరు అంగన్వాడి హెల్పర్ బిసిడి కు కేటాయించారు వడగుంటనపల్లి అంగన్వాడీ హెల్పర్ పోస్ట్ ను ఓసి కేటగిరికి కేటాయించారు రామనపల్లి అంగన్వాడి ఎల్పర్ పోస్టును ఓసీ కేటగిరికి కల్పించారు హెచ్డి హళ్లి అంగన్వాడి హెల్పర్ పోస్టను బిసిడి కేటగిరికి కేటాయించారు అర్హులైన వారు ఈనెల 22 నుండి 30వ తేదీ 5గంటల లోపు ఐసిడిఎస్ కార్యాలయం మడకశిర కు దరఖాస్తును సమర్పించాలన్నారు దరఖాస్తు చేసినట్లు రసీదును పొందాలన్నారు అంగన్వాడి మినీ అంగన్వాడి హెల్పర్ పోస్టులకు పదవ తరగతి తప్పక ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు వివాహితులై స్థానికులై ఉండాలన్నారు 1 7 2025 నాటికి 21 నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలన్నారు దరఖాస్తుకు పదవ తరగతి ఉత్తీర్ణత మార్స్ మెమో నేటివిటీ క్యాస్ట్ అంగవైకల్యం ఉంటే అంగవైకల్యం సర్టిఫికెట్ స్థానికతకు క్యాష్ సర్టిఫికెట్ కు గెజిటెడ్ అధికారి సంతకం కూడా ఉండాలన్నారు ఇటీవల కొత్తగా చేయించిన పాస్ ఫోటో సైజ్ ఫోటోలకు గెజిటెడ్ అధికారి సంతకం ఉండాలని అన్ని సర్టిఫికెట్లు జతచేసి ఐసిడిఎస్ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

## ఘనంగా జననేత మాజీ సీఎం వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

తాడిమర్రి డిసెంబర్ 21 (ప్రభాతవార్త)



వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న యువ నాయకుడు తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి

మండలం లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జన సందోహంతో వైయస్ రాజశేఖర్ రెడ్డి గ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి, యువ నాయకులు తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యం లో భారీ కేక్ కట్ చేశా రు. అనంతరం స్వగృ హంలో జననేత పుట్టిన రోజు సందర్భంగా మనోజ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా వృద్ధు



మోదుగులకుంట లో కేక్ కట్ చేస్తున్న సిద్దే రవి చంద్రారెడ్డి



కేక్ కట్‌చేస్తున్న వైసిపి నాయకులు

లకు, వికలాంగులకు, మహిళలకు, దుప్పట్లు బ్రెడ్లు, స్వీట్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి జోల్లిరెడ్డి అశ్వత్, మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనే యులు, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, సచివాలయ మాజీ కన్వీనర్ సాయినాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మన్న, చంద్ర, సర్పంచులు వెంకటనారాయణ రెడ్డి, హరి, పుల్లయ్య, కో ఆప్షన్ సభ్యుడు బాబా, బాల రమణారెడ్డి, మదమంచి మల్లికార్జున, తిమ్మారెడ్డి, సిద్దేరవిచంద్రారెడ్డి, సిద్దె రామకృష్ణా రెడ్డి, విశ్వనాథ్, రెడ్డప్ప, హరి, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు మదన్మోహన్ రెడ్డి, దాడి తోట అరవింద్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఆధార్ శేఖర్ రెడ్డి, నరసింహుడు, గుజ్జల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండలో ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినం

### కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు

పెనుకొండ డిసెంబర్ 21 (ప్రభాతవార్త)



మాజీ సీఎం జగన్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పెనుకొండ పట్టణంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మది నం వైఎస్ఆర్సిపి నేతలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోనే వైయస్సార్ సర్కిల్ నందు శ్రీసత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొం డ నియోజకవర్గం ఇంచార్జ్ ఉషశ్రీ చరణ్ సూచన మేరకు పెనుకొండ మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, అభిమానులు మండల కన్వీనర్ పుప్పం సుధాకర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ నరసింహులు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. జగనన్న జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ నరసింహులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జయశంకర్ రెడ్డి, కొండంపల్లి గోపాల్ రెడ్డి, మహేష్ రెడ్డి, గుట్టూరూ నారాయణస్వామి, కొండల రాయుడు, కౌన్సిలర్లు సద్దాం, శేషాద్రి, అభిమానులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో విజయవంతం

రామగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



చిన్నారికి పల్స్‌పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్

మండలంలోని రామగిరి, పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆదివారం నిర్వహించిన పల్స్ పో లిలయో కార్యక్రమం విజయవంతమైంది. రామగిరిలో 1350 మంది, ఇ పేరూరు 1981 మంది చిన్నారు లకు పోలియో చుక్కలు వేయడానికి లక్ష్యంగా పెట్టుకునా న్నరు. రామగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పపరిధిలో 17 పోలియో కేంద్రాలు, ఒక ట్రాన్స్ఇస్టు, ఒక మొబైల్ ఏర్పాఉ చేయగా పేరూరు ఆరోగ్య కేంద్ర పరిధిలో 28 కేంద్రాలు, రెండు ట్రాన్సిస్టు, ఒక మొబైల్‌ను ఏర్పాటు చేశారు. కాగా మొదటిరోజే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్టు రామగిరి డాక్టర్ ప్రతాప్ తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. రెండవ రోజు కూడా ఇంటింటికి తిరిగి చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలను వేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినీలపై హర్షం

అగళి, డిసెంబర్ 21 ప్రభాతవార్త





జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన అనూష, ఎలక్యూషన్ కాంపిటీషన్‌లో ప్రథమ స్థానం, లత ఎస్ఎరైట్‌లో ప్రథమ స్థానం

వినియోగ దారుల హక్కులు, సమస్యల పరి ష్కారం అనే అం శంపై డిజిటలై జేషన్ ద్వారా అనే అంశం ద్వారా ఇంటర్మిడియెట్ కెజిబివి పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థినీలు ప్రతి భ కనబరిచారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వీరు జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎలక్యూషన్ కాంపిటీషన్‌లో అనూష ప్రథమ స్థానం సాధించగా ఎస్సే రైటింగ్‌లో లత మొదటి స్థానం సాధించింది. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చినందుకు ఒక్కొక్క విద్యార్థినికి 5వేల ప్రకారం క్యాష్ ప్రైజ్ మనీ తీసుకున్నారు. సత్యసాయి జిల్లా నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ హర్షం వ్యక్తం చేశారు. గెలుపొందిన విద్యార్థులకు గైడ్ టీచర్ సాయి కుమారి, ఉపాధ్యాయులు అభినందనలు తె లిపారు.

## సీపీఐ శత వసంతాల ముగింపు వేడుకలను జయప్రదం చేయండి

### -సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి

ఉరవకొండ, డిసెంబరు 21 ప్రభాతవార్త



కరపత్రాలు విడుదల చేస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి తదితరులు

తెలంగాణ రాష్ట్రం ఖమ్మం లో 2026 జనవరి 18న జరిగే సీపీఐ శత వసంతాల ముగింపు వేడుక లను పార్టీ శ్రేణు లు పెద్దఎత్తున తరలివచ్చి జయ ప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి. కేశవరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో ఆదివారం ఆయన పార్టీ, అనుబంధ సంఘాల నాయ కులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బి. కేశవరెడ్డి మాట్లాడుతూ వందేళ్ళ ఘన చరిత్ర కల్గిన ప్రజా ఉద్యమాల సారధిగా నిలిచిన పార్టీ సీపీఐ అన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. దేశంలో ప్రజా ఉద్యమాలే ఊపిరిగా 100 సంవత్సరాల్లో ఎన్నో ఆటుపోట్లు, అడ్డంకులను ఎదుర్కొని నిలబడగలిగిందన్నారు. ఎన్నో రాజకీయ పార్టీలు వస్తూ పోతున్నా సీపీఐ పార్టీ చిరస్థాయిగా నిలిచిందని అన్నారు. దేశంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దళిత, మైనార్టీలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. అంటరానితనం, కుల, మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చులు పెట్టే ప్రయత్నాలు పాలకపక్షాలు కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదరి ్శ ఎం.బి.చెన్నరాయుడు, వజ్రకరూరు మండల కార్యదర్శి డి.హసేన్‌బాషా, పార్టీ నాయకులు డి.సుల్తాన్, పురిడి తిప్పయ్ య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు




కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

పుట్టపర్తి లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అతని సోదరుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాదిమంది కార్యకర్తలు అభిమానుల నడుమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వైయస్సార్సీపి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేకును కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో అభిమానులు కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి జడ్పిటిసి లక్ష్మీనరసమ్మ ,ఎంపీపీ ఏవి రమణారెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబులపతి, మండల కన్వీనర్ రవి నాయక్ మాజీ కన్వీనర్ గంగాధర్, కౌన్సిలర్లు సాయి గీత, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో అవసరం

మడకశిర డిసెంబర్ 21 ప్రభాతవార్త:



పోలియో చుక్కలను వేస్తున్న డాక్టర్ మంజువాణి

పట్టణ పరిధిలోని పెనుకొండ రోడ్డులోని పోలియో కార్యక్రమం అంగన్ వాడి కేంద్రంలో ఆదివారం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ పి ఎస్ మంజువాణి పిల్లలకు పోలియో చుక్కలను వేసి పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం డాక్టర్ మంజువాణి మాట్లాడుతూ పల్స్ పోలియో ప్రాముఖ్యతను అక్కడ వచ్చినటువంటి తల్లులకు మరియు ఇతర వాళ్లకు సందేశాన్ని ఇచ్చారు. అదేవిధంగా మడకశిర శివారులో ఉన్నటువంటి వైబిహళ్లి క్రాస్ వద్ద ఉన్నటువంటి హైరిస్క్ ఏరియా వేరే జిల్లాల నుంచి పని కోసం వచ్చిన వారి పిల్లలకు పల్స్ పోలియో వ్యాక్సినేషన్ వేయడం జరిగింది. ఇందులో యూపీఎస్సీ న్యాస్ కాలనీ డాక్టర్ శృతి మరియు డాక్టర్ నరేష్ మరియు సూపర్‌వైజర్ రమేష్ మరియు సిబ్బంది చైత్ర తదితరులు పాల్గొన్నారు.

## ఒకే నేతకు నాలుగు పదవులు దక్కడం పట్ల టిడిపి శ్రేణుల సంబరాలు

### టిడిపి ఆవిర్భావం నుంచి ఇలా పదవులు ఎవరికి దక్కలేదన్న పార్టీ శ్రేణులు

రొళ్ల డిసెంబర్21 ప్రభాత వార్త:



ఎన్టీఆర్ విగ్రహం హర్షం వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులు

టీడీపీ లోక్ సభ నియోజకవర్గ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను అధి ష్ఠానం ప్రకటించిం ది. ఈ మేరకు హిందూపురం లోక్సభ అధ్యక్షుడిగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ప్రధాన కార్యదర్శిగా హనుమప్పను నియమించారు. టిడిపిలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు ప్రాధాన్యత గణనీయంగా పెరిగింది. ఇప్పటికీ మడకశిర ఎమ్మెల్యేగా, టీటీడీ బోర్డు సభ్యుడిగా, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఉన్నఆయనను తాజాగా శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం లోక్ సభ అధ్యక్షుడిగా ఉత్తర్వులు వెలువడ్డాయి. యువగళం పాదయాత్ర నుంచి పార్టీబలోపేతానికి ఎమ్మెస్‌రాజుచేసిన సేవలకిఆగుర్తింపు అభినందన మని మద్దతుదారులు చెబుతున్నారు. ఈఎన్నిక పట్ల రొళ్ల మండల కేంద్రంలో స్థానిక టిడిపి శ్రేణులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. తదుపరి వారు మాట్లాడు తూ..ఎమ్మెస్ రాజు సమర్థవంతమైన నాయకత్వంలో హిందూపురం పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు శాసనసభ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్న సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇప్పటికి మారుమూల ప్రాంతమైన మడకశిర నియోజకవర్గానికి జిల్లా అధ్యక్ష పదవి కేటాయించిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుత పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుని జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేయడం పట్ల మడకశిర నియోజకవర్గానికి గౌరవం దక్కిందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు కానీ ఇక మాజీ ఎమ్మెల్సీ గుండు మాల తిప్పే స్వామికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, సింగల్ అధ్యక్షులు దాసిరెడ్డి, మండల కన్వీనర్ ఈరన్న, ఏపీ ఐబిసీ డైరెక్టర్ రామకృష్ణ, రాష్ట్ర కుంచిటిగ వక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప, తాలూకా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజ్, యువ నాయకులు ఆనంద్, మీసేవ వెంకటేష్, భరత్, నాగేంద్ర, తదితర స్థానిక టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు చాలా అవసరం



ధర్మవరం ప్రభుత్వాస్పత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ మహేశ్

**ధర్మవరంటౌన్, డిసెంబరు 21 ప్రభాతవార్త**

నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అవసరమని ఆర్డీఓ మహేశ్ అన్నారు. పట్టణంలోని ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పల్స్ పోలియో కేంద్రాన్ని ఆర్డీఓ పరిశీలించారు. ప్రభుత్వాస్పత్రిలో బీజేపీ నేత హరీశ్ బాబు చిన్నారులకు పోలియోచుక్కలు వేశారు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, పీఆర్టీలో చిన్నారులకు పోలియో చుక్కలువేశారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ... నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరమన్నారు. 05 సంవత్సరాలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు మీ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు.. ఇంకా మిగిలిపోయిన చిన్నారులకు 22,23 తేదీలలో ఇంటింటికి వెళ్లి పోలియోచుక్కలు వేయడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. పట్టణంలో 66 కేంద్రాలలో 11093మంది పిల్లలకు గాను 10,564 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. దీంతో 95 శాతం నమోదు అయిందని వైద్యులుతెలిపారు. అదే విధంగా 25వ వార్డులో చిన్నారికి ఆవార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు, పోలియో చుక్కలు వేశారు. పలు వార్డులలో టీడీపీ ఆయా వార్డుల ఇన్చార్జ్ లు మాధవరెడ్డి, లెజెండ్ నారాయణస్వామి, కేశగాళ్ల శ్రీనివాసులు, పల్లపు బ్రదర్స్ తదితరులు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి ఇన్చార్జ్ సూపరింటెండెంట్ హరిశ్రీనివాసులు, సత్రసాల ప్రసన్నకుమార్, ప్రభుత్వ వైద్యులుశ్రావణి, పుష్పలత, దిలీప్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఘనంగా పేలుబండలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అమరాపురం డిసెంబర్ 21ప్రభాతవార్త**



జన్మదిన వేడుకల దృశ్యం

మండల పరిధిలోని కె. శివరం గ్రామపంచాయతీ పేలుబండ గ్రామం నందు స్థానికవైకాపా నాయకులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలుఆదివారం ఘనంగా నిర్వహించారు. వైకాపా యువ నాయకులు మల్లికార్జున ,విశ్వనాథ్ లుమాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడుగా ప్రస్థానం ప్రారంభించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ప్రజాదారణ పొందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పేదలకు నవరత్నాలను అందించి పేదలకు ఓ ఆపద్బాంధవుడిగా ఆదుకున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అంటూ నాయకులు పునరుద్ఘాటించారు. స్వామి కోయి కాపు నాయకులు జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా యువజన పంచాయతీ అధ్యక్షులు యువ నాయకుడు మల్లికార్జున, యువ నాయకుడు వార్డ్ మెంబర్ విశ్వనాథ్, మాజీ సర్పంచ్ వేలుబండ ప్రసాద్ ,ఎస్సీ సెల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ బసవరాజు, పంచాయతీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజు, యువ నాయకులు కే మంజునాథ్, వెంకటేష్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు డీలర్లు, మాజీ వాలంటీర్లు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు




బత్తలపల్లి కూడలిలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్ సీపీ నేతలు

**బత్తలపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

సంక్షేమ సారధి, మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అదినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడు కలను ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో నూ వైఎస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలను బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూడలిలో ఏర్పాటు చేసిన బర్త్డే కేక్ ను ముఖ్యఅతిథులుగా హాజరైన వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి కమతం ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్కుమార్, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి జయపరెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను వైఎస్ జగన్మోహన్రెడ్డి వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి నేరుగా ప్రజలకు అందించారన్నారు. నేడు సంక్షేమ పథకాలను అందించకుండానే. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే ప్రజలకు ఎలా కోతలు విధించాలని కూటమి సర్కార్ ఎదురుచూస్తోందన్నారు. పింఛన్లు, రేషన్కార్డులు ఏరివేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారన్నారు సంక్షేమ పథకాలు, పింఛన్లను నేరుగా ప్రజలకు అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. అదేవిదంగా మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్సీపీ యువకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చి, కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు దామోదర్, నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షులు షరాబ్ యోగానంద ఆచారీ, గుర్రం నరసింహారెడ్డి, ఉప సర్పంచు బీదాల ప్రతాప్రెడ్డి మాజీసర్పంచు గోపీ,రాంభూపాల్రెడ్డి, వెంకటరంగారెడ్డి, కొండారు పల్లి ఈశ్వరయ్య, సంద్రా రామకృష్ణ, చక్కల శంకరయ్య మీ సేవ సేక్షావలి, దాదాపీరా, టైలర్ బాబా, ఈడిగ కాశప్ప, బ్యాల పెద్దయ్య, దినేష్కుమారెడ్డి, మాలగుండ్ల శ్రీనివాసులు మస్తాన్వలి, మందల నరసింహులు, కప్పల నాగన్న. రాజవీరారెడ్డి, విల్లే సూరీ, బోయ సాంబ, చెడిపోతుల రామకృష్ణ, జేసీబీ నారాయణస్వామి బొంతల ఈశ్వరయ్య, అక్కిం ముసలప్ప, బిల్లే వెంకట్, దివాకరరెడ్డి డ్రైవర్ రాజు, దొడ్డావుల దివాకరరెడ్డి, గవ్వల రమేష్, మంజుల రమణ, అజయ్, వెంకట్, ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు. సూర్యచంద్రాపురంలో సాకే మనోహర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాకే లక్ష్మీనారాయణ, ఆదినారాయణ, గంగప్ప, గుజ్జల వెంకటనారాయణ, చిరంజీవి, దినేష్, గుణశేఖర్ ప్రసాద్, అదెప్ప, హరి, రమణ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు రెండు చుక్కలు వేయిద్దాం పోలియోను తరిమేద్దాం

**బత్తలపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



బత్తలపల్లి మండలం మాల్యవంతం వద్ద పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి అరున్ కుమార్

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి వారి భవిష్యత్తు కాపాడి, సమాజం నుంచి పోలియో మహ మ్మారిని తరిమేద్దామని బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్కుమార్. విష్ణు వర్ధన్లు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యాక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో బారిన పడి చిన్నారులు వికలాంగులుగా మారుతున్నారన్నారు. క్రమం తప్పకుండా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి వారి భవిష్యత్తుకు బంగారు బాటవేయాలన్నారు. ఇందు కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రతి పోలింగ్ బూత్లోనూ, బడి, గుడి, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో పోలియో చుక్కలు వేసే ఏర్పాటుచేశామన్నారు. ప్రయాణాల్లో ఉన్న వారి సౌకర్యార్థం కూడలిలోనూ, మొబైల్ టీం ద్వారా పోలియో చుక్కలు వేసే సదుపాయం కల్పించామన్నారు. 22, 23 తేదీలలో వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తారన్నారు. అంతకు ముందు మండలంలోని పలుగ్రామాలలో పర్యటించి వివరాలు సేకరించారు. మండలంలో 3,753 మంది చిన్నారులుండగా వారిలో 3.679 మందికి పోలియో చుక్కలు వేసి 98.5 శాతం నమోదైందన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ రాజశేఖర్, హెల్త్ సూపర్వైజర్లు అశ్వర్థనారాయణ, గౌరమ్మ, ఎఎన్ఎంలు, ఆంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, ఆశావర్కర్లు వైద్య, ఆరోగ్య సిబ్బంది. ఆర్డిటి నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**వజ్రకరూర్ డిసెంబర్ 21 ప్రభాతవార్త**



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న డిఎంహెచ్ఓ భ్రమరాంబ దేవి

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని డిఎంహెచ్వో డాక్టర్ బ్రహ్మ దేవి అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆమె కొనుకొండ్ల సిహెచ్సి, వజ్రకరూరు పిహెచ్సిలను సందర్శించారు. పోలియోకార్యక్రమం ఏవిధంగా నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఎంతమంది చిన్నారులు పోలియో చుక్కలు వేయించుకున్నారు. ఎవరిఇబ్బందులు ఉన్నాయా అనిసిబ్బంది అడిగి తెలుసుకున్నారు. వజ్రకరూరులో ఓ చిన్నారికి ఆమె పోలియో చుక్కలు వేశారు.అనంతరం పలు రికార్డులు, వార్డులను పరిశీలించారు. 24 గంటల పాటు ప్రజలకు వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. సిబ్బందిపై ఫిర్యాదులు వస్తే ఖచ్చితంగా క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# పల్లెలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి

**బ్రహ్మ సముద్రం డిసెంబర్ 21 ప్రభాతవార్త**



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ పిల్లల

మండల పరిధి లోని పిల్లల పల్లి గ్రామము నందు పాఠశాల ఆవరణలో 5 సంవత్సరము లోపు చిన్నారులకు పోలీసులు చుక్కల నుఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి వేశారు అనంతరం ఆయన ప్రజలకు తెలియజేస్తూ ఐదు సంవత్సరంలోపు చిన్నారులకు ప్రతి ఒక్కరూ పోలేచిక్కులు వేయించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా పల్స్‌పోలియో..

**అగళి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



పోలియోచుక్కలు వేస్తున్న మాజీ సింగిల్ విండో అధ్యక్షులు

మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. 0-5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలను వేయించారు. అగళి బసవనగుడి ప్రాంతంలో జడ్పిటిసి ఉమేష్, చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. కోడిపల్లి పంచాయితీలో ఎంపిపి రేణుకా కామరాజు పోలియో చుక్కలను వేశారు. ఇరిగేపల్లిలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, మల్లేష్, హరీష్ తదితరులు అంగన్వాడీ కేంద్రాల్లో పోలియో చుక్కలను చిన్నారులకు వేశారు. మండల వ్యాప్తంగా పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం అయినట్లు డాక్టర్ శివానంద తెలిపారు. పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులకు సోమ, మంగళవారం వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఇళ్లవద్దకు వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

# ఎమ్మెల్యేకు జిల్లా పదవి వరించడంతో అంబరాన్నంటిన సంబరాలు

**- టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసిన తెలుగు తమ్ముళ్లు**



సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

**అగళి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

ఎమ్మెల్యే ఎంఎస్. రాజుకు శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, నారాలోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అధికారికంగా పేరు వెల్లడించారు. నిరంతరం తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ కష్ట కాలంలో పార్టీ ఉన్నప్పుడు పోరాటాల వీరుడుగా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తించి పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడంతో అగళి మండలం టిడిపి నాయకులు, కార్యకర్తలు అగళి బస్టాండ్ ప్రాంతంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం నాయకులు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి పదవులు వెత్తుకుంటూ వస్తాయనడానికి ఎమ్మెల్యేకు జిల్లా పదవి వరించడమే ఇందుకు నిదర్శనం అన్నారు. నియోజకవర్గానికే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ పేద బలహీన వర్గాలు, మైనార్టీలు అన్ని రంగాల్లో వెనుకబడిన వారి కోసం నిరంతరం పోరాటాలు చేస్తే నాయకుడు ఎంఎస్.రాజు అని అతని సేవలను పార్టీ గుర్తించినందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. జై ఎమ్మెల్యే ఎంఎస్.రాజు..జై గుండుమల తిప్పేస్వామి అని నినాదాలతో అగళి బస్టాండ్ ప్రాంతం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ ఎంపిపిలు బసవరాజు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపిపి నరసింహప్ప, మార్కెట్యార్డు డైరెక్టర్ శివరాములు, ఫోటో స్టూడియో శివకుమార్, నాయకులు డీలర్ రాజన్న, డాబా రంగనాథ్, మల్లేష్, జయరామ్, బూతరాజు నారాయణప్ప, ఇరిగేపల్లి మంజునాథ్, షౌకతలి, నందీష్, రమేష్, లింగరాజు, శ్రీనివాస్, శషి, రెడ్డి, మంజునాథ్, రవికుమార్, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలోనూ చిన్నారులకు పల్స్ పోలియో కేంద్రాలు

**అమరాపురం డిసెంబర్ 21 ప్రభాతవార్త**



పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

మండలంలో ప్రతి గ్రామంలోనూ అమరాపురం, హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డాక్టర్లు అంబరీష్ , డాక్టర్ భార్గవ్ తెలిపారు. బస్టాండ్ ఆవరణంలో కూడా వివిధ ప్రాంతాలకు వెళ్లే చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పోలియో నిర్మూలనకు కృషి చేసినట్లు వారు పేర్కొన్నారు. మూడు రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అదేవిధంగా ప్రతి ఇంటికి వెళ్లి పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ఆయా గ్రామాల్లో పోలియో కేంద్రాల వద్ద వెళ్లి పోలియో చుక్కలను చిన్నారులకు వేశారు. బస్టాండ్ ఆవరణంలో మాజీ ఎస్సీ సెల్ టిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మహేంద్ర టైల్స్ యజమాని టిడిపి నాయకుడు నాగభూషణ్ లు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆలదపల్లిలో జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, టిడిపి పంచాయతీ కన్వీనర్ ఎంజారప్ప పోలియో చుక్కలు చిన్నారులకు వేశారు

# ఎమ్మెస్ రాజుకు జిల్లా అధ్యక్ష పదవి రాకతో టిడిపి నాయకులు హర్షం



తెలుగుదేశం పార్టీ నాయకుల దృశ్యం

**అమరాపురం డిసెంబర్ 21 ప్రభాతవార్త**

సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును పార్టీ అధిష్టాన వర్గం నియమించడంతో అమరాపురం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణము నందుతెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం బాణసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎమ్మెస్ రాజుకు జిల్లా అధ్యక్ష పదవి కట్టబడటంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల సమక్షంలో పార్టీని రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి, శివరుద్రప్ప, మాజీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడు రఘు, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, టిడిపి నాయకుడు పి ఆర్ నరసింహమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, నియోజకవర్గ టిడిపిట్రేడర్స్ కమిటీ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు మాలింగప్ప,పంచాయతీ కన్వీనర్లు తిప్పజ్జ, నాగరాజు, డీలర్లు రమేష్, తిరుమలేష్,: సీనియర్ నాయకులు మాజీ డీలర్ శ్రీనివాస్, కాచికుంట మంజునాథ్, ఆనంద్, గౌడన కుంట నాగరాజు, మాజీ ఎంపిటిసి లింగరాజు, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# విజయవాడకు తరలి వెళ్లిన జనసేన నాయకులు

**అమరాపురం డిసెంబర్ 21 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గంలో జనసేన పార్టీ తరఫున వివిధ నామినేటెడ్ పదవులు వచ్చిన నాయకులు జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళగిరి కి ఆదివారం తరలి వెళ్లారు. జనసేనపార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో నామినేటెడ్ పదవులు కలిగిన నాయకులతోప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగినందున మడకశిర నియోజకవర్గం నుండి రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ కృష్ణ, అమరాపురం మండలం సీనియర్ జనసేన పార్టీ నాయకులు అమరాపురం సింగల్ విండో డైరెక్టర్ డాక్టర్ ధనుంజయ లతోపాటు స్థానిక నాయకులు శివకుమార్, కాంతరాజు తదితరులు తరలి వెళ్లారు.

# జగన్ ఆశయాల కోసం ఎల్లవేళల కృషి చేస్తాం వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్



రచ్చబండ కార్యక్రమం దృశ్యం

**అమరాపురం డిసెంబర్ 21 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలోని వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి,సీనియర్ నాయకులు వాగేష్ ఆధ్వర్యంలో ఆదివారం రచ్చబండ కార్యక్రమం తో పాటు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయ సాధన కోసం ఎల్లవేళలా కష్టపడి పని చేస్తామని తెలిపారు. రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ వ్యతిరేక విధానాల పట్ల ప్రజల్లోకి తీసుకెళ్లి వైకాపా బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైనట్లు సూపర్ సిక్స్ అని నామమాత్రంగా ప్రవేశపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి నిరుపేదలకు వైద్య విద్యను దూరం చేశారన్నారు.అనంతరం జగన్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వైకాపా కన్వీనర్ జోగేంద్ర, ఎంపీటీసీ ధనుంజయ, వైస్ సర్పంచి సిద్దేశ్వర, సీనియర్ నాయకులు ఎంజారప్ప, వార్డ్ మెంబర్ సిద్దేశ్వర, గాదిరప్ప, వీరప సముద్రం నరసింహమూర్తి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అన్వర్, అంజాద్, ఇషాక్, సుభాని, చిత్తన్న, చంద్రశేఖర్, ఫక్రుద్దీన్, తిప్పే స్వామి, మాదేరు సిద్దేశ్వర, ఈరలింగప్ప, నాగభూషణ్, శ్రీనివాస్, సుబ్బరాజు, మంజునాథ్, మను, శివరాజ్, నింజారప్ప తదితరులు పాల్గొన్నారు.

# వై.ఎస్.జగన్ జన్మదినం సందర్బంగా విడపనకల్లులో మెగా రక్తదాన శిబిరం

**- ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్సార్‌సీపీ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి - ఎంపీపీ కరణం పుష్పావతితో కలిసి కేక్ కటింగ్, వైఎస్సార్‌కు నివాళి**

**ఉరవకొండ, డిసెంబరు 21 ప్రభాతవార్త**



రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాయలసీమ జోనల్ వర్కింగ్ ప్రసిడెంట్ వై.ప్రణయ్‌రెడ్డి, ఎంపీపీ కరణం పుష్పావతి

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలోని విడపనకల్లు మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన కనిపించింది. పార్టీ శ్రేణులు 45 మంది రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాయలసీమ జోనల్ వర్కింగ్ ప్రసిడెంట్ వై.ప్రణయ్‌రెడ్డి ఎంపీపీ కరణం పుష్పావతి భీమరెడ్డి, పార్టీ నాయకులతో కలిసి భారీ కేక్ కట్ చేసి వై.ఎస్.జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువనేత వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని కేవలం 19 నెలల్లోనే కూటమి ప్రభుత్వ పాలనపట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంతో పార్టీ పిలుపు మేరకు నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ కురువ రమేష్, సీనియర్ నాయకులు భీమరెడ్డి, హావళిగి భరత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బోయ నాగేంద్ర, వందలాది మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాకెట్ల పీహెచ్‌సీ పరిధిలో 95శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు

**- కార్యక్రమాన్ని ప్రారంభించిన వైద్యాధికారి డాక్టర్ పావని**

**ఉరవకొండ, డిసెంబరు 21 ప్రభాతవార్త**



రాకెట్ల పీహెచ్‌సీలో చిన్నారికి చుక్కల మందువేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వైద్యాధికారి డాక్టర్ పావని

మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో ఆదివారం తొలిరోజు జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 95శాతం మంది 0 నుంచి 5 సంవత్సరాల లోపు వయసుగల పిల్లలకు చుక్కల మందు వేయడం జరిగిందని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. ఉదయం పీహెచ్‌సీలో చిన్నారులకు చుక్కల మందు వేసి కార్యక్రమాని ్న ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. పీహెచ్‌సీ పరిధిలో 14 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసి 3,154 మంది చిన్నారులకు చుక్కల మందు వేయాలని లక్ష్యంగా పెట్టుకోగా తొలిరోజు 95శాతం పూర్తి అయిందన్నారు. సోమ, మంగళవారాల్లో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి మిగిలిన పిల్లలందరికి చుక్కల మందు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర ్ణలత, ఎన్ఎన్ఎంలు, సీహెచ్‌వోలు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉరవకొండలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

**- చిన్నారులకు చుక్కల మందు వేసిన వైద్యులు, ప్రముఖులు**

**ఉరవకొండ, డిసెంబరు 21 ప్రభాతవార్త**



ప్రభుత్వాసుపత్రిలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి, టీడీపీ నాయకులు యేళ్ళ తిమ్మప్ప

ఉరవకొండ పట్టణంలో ఆదివారం తొలిరోజు జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయింది. స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో ఉదయం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి పీపీ యూనిట్ వైద్యులు డాక్టర్ సాహితి, టీడీపీ సీనియర్ నాయకుడు యేళ్ళ తిమ్మప్పతో కలిసి చిన్నారులకు చుక్కల మందువేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా చౌడేశ్వరిదేవి కళ్యాణమండపంలోని పోలియో కే ంద్రం యుపీఎస్ సీఐ బి.మహానంది చిన్నారులకు చుక్కల ముందు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపనకు తల్లిదండ్రుల తమ 0 నుంచి 5 సంవత్సరాలోపు వయసుగల చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. కాగా పల్స్ పోలియో కార్యక్రమం పట్టణంలో 22 పోలియో బూత్‌లు, ఒక మొబైల్ టీమ్, 88 మంది సిబ్బందితో కొనసాగగా ప్రభుత్వం తొలిసారిగా ఏపీ పల్స్ పోలియో ఆప్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేసింది. ఈ కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, పట్టణ ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ గురికాల శివప్రసాద్ ఆధ్వర్యంలో అయ్యప్ప ఆలయంలో అన్నదానం

**-భక్తిశ్రద్ధలతో కొనసాగిన పడిపూజా కార్యక్రమం**

**ఉరవకొండ, డిసెంబరు 21 ప్రభాతవార్త**



అయ్యప్ప మాలదారులకు భోజనం (బిక్ష) వడ్డిస్తున్న పాల్తూరు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ గురికాల శివప్రసాద్

ఉరవకొండ పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మాలదారులకు ఆదివారం విడపనకల్లు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ గురికాల శివప్రసాద్ అన్నదానం (బిక్ష) నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ ంలో ఆయన పడిపూజా కార్యక్రమం నిర్వహించగా గురుస్వాములు శాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఏఎస్ఐ గురికాల శివప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులు అయ్యప్ప మాలదారులు, భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ గురికాల శివప్రసాద్ మాట్లాడుతూ అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పుణ్యకార్యంగా భావించి ప్రతి ఏడాది కొనసాగించడం జరుగుతూ వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

